
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక



సంపుటి : 1 సంచిక : 213 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 1 జూలై 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 213 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 1 july 2024 PAGES : 8 PRICE : 3/-

# ప్రైవేట్ స్కూల్లో యూనిఫామ్‌లు పుస్తకాల పేరుతో నిలువు దోపిడీ!








నోటీస్ బోర్డులో కనపడని ఫీజు వివరాలు.
ప్రైవేట్ స్కూల్స్ లో కనబడని నియమ నిబంధనలు.!
ప్రైవేటు పాఠశాలల తీరు నియంత్రించే వాళ్ళు ఎవరూ..? ఎక్కడా?
పెన్ -పెన్సిల్ తప్ప అన్ని స్కూల్లోనే తీసుకోవాలా?
నిద్రపోతున్న తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు.
ప్రస్తుతం ప్రయివేట్ స్కూల్లల్లో జరుగుతున్న అధిక ఫీజుల వసూళ్లపై ప్రత్యేకం.!

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జూన్ 30** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాలు ఫీజులు యూనిఫాం ల పేరుతో తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయి.వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు.. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివించాలనే మోజులో నానా అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు విద్యార్థుల తల్లితండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకొని ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు..కొన్ని పాఠశాలలకు అయితే ఆట స్థలం కాని కనీస మౌళిక వసతులు గాని లేవు. కానీ విద్యా శాఖ అధికారులు మాత్రం ముడుపులు తీసుకొని ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇస్తుండటంతో ఏళ్ల తరబడి కొన్ని ప్రైవేటు పాఠశాలలు అలాగే నడుస్తున్నాయి ఇదంతా ఒక ఎత్తు కాగా పుస్తకాలు,యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విదంగా దోపిడీ చేస్తున్నారు.ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి నాలుగు వేల రూపాయల నుంచి ఎనిమిది వేల రూపాయల వరకు పుస్తకాల కోసం,యూనిఫాం ల కొరకు రూ.4 నుంచి రూ.6 వేలు వసూళ్లు చేస్తున్నారు.. ప్రైవేటు పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

**ప్రైవేటు పాఠశాలలను నియంత్రించే వాళ్ళు ఎవరు..? ఎక్కడా?**

ఫీజు నోటీసు బోర్డులో నమోదు చేయాలి. ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు..ఫీజులు ఏ తరగతి కి ఎంత తీసుకుంటారు అన్నది నోటీసు బోర్డులో నమోదు చేయాలి.కానీ విద్యార్థి సంఘాలు పదేపదే చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు..ఫీజులు వసూలు తోపాటు పుస్తకాల పేరుతో మరి కొంత లాగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేక ప్రైవేటు మామూళ్ల మత్తులోనే ఉంటారా వేచి చూడాలి.

**ప్రైవేట్ స్కూల్స్ లో కనపడని నిబంధనలు.!**

ప్రైవేటు పాఠశాలలు కొన్ని నిబంధనల ప్రకారం నడవడం లేదు.పాఠశాలలకు మైదానాలు ఉండవు,రిజిస్ట్రేషన్ కోసం ఎక్కడో మైదానం చూపిస్తారు. అది ఎక్కడుందో విద్యార్థులకు ఎప్పటికీ తెలిసే పరిస్థితి ఉండదు.ఇంకొన్ని స్కూల్స్ అయితే రోడ్డు పక్కనే విద్యా సంస్థలు నడుపుతూ విద్యార్థులను శబ్ద కాలుష్యానికి గురి చేస్తున్నారు. చాలా స్కూళ్ళలో ఫైర్ సేఫ్టీ కూడా ఉండడం లేదు.ఉన్నా నామమాత్రంగానే పాఠశాలలు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరికి చెప్పుకోలేము.అయినా ఇబ్బంది తట్టుకోలేకపోతున్నాం. కొంతమంది పిల్లల తల్లిదండ్రులని అడిగితే మా పిల్లలు స్కూల్లో చదువుతారు. కాబట్టి ఎవరి మీద కంప్లైంట్ ఇవ్వలేమని మా పిల్లలు చదువులో స్కూల్లో ఇబ్బంది పడతారని భయపడి ముందుకు రావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పాతుకుపోయిన విద్యాశాఖ అధికారులు.**

ఒకప్పుడు పాఠశాలలో ఏం జరుగుతుంది ఎంత సంఖ్య ఉంది ఎలా నిర్వహిస్తున్నారు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయి ఉపాధ్యాయుల పైన విద్యార్థుల చదువులకు సంబందించి పేరెంట్స్ ఎలాంటి అభిప్రాయాలు చెబుతున్నారు విందామనే కనీస అవకాశం కూడా ఇవ్వడం లేదనేది జగమెరిగిన సత్యం.ఇదిలా ఉంటే కొన్ని మండలాలలో విద్యాశాఖ అధికారులు మాత్రం ఏళ్లతరబడి ఇక్కడే పాతుకుపోయి అటు ప్రయివేటు పాఠశాలలకు లాభాల తెస్తున్నారే తప్పా లక్షలు ఖర్చు చేస్తున్న తల్లిదండ్రులకు ఎలాంటి ఉపయోగం లేదనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.మరి ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రయివేట్ పాఠశాలలపై కింది స్థాయి అధికారులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు,పేరెంట్స్ డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో ఇక వేచి చూసే ధోరణి లో తల్లిదండ్రులు ఉన్నారు



# రాష్ట్రంలో పూర్తిస్థాయిలో డిజిటల్ పాఠాలు

- ఇకపై అందులోనే డిజిటల్ పాఠాలు
- విద్యార్థులకు పూర్తి స్థాయి డిజిటల్ పాఠాలు అందించేందుకు టి-సాట్ నెట్వర్క్ ప్రణాళిక సిద్ధం
- ప్రాథమిక విద్యకు సంబందించి తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ మరియు సోషల్ స్టడీస్ పాఠ్యాంశాల ప్రసారాలుంటాయి
- పాఠశాలల్లో ప్రత్యక్షంగా పాఠాలు వినలేని విద్యార్థులు ఆన్ లైన్ పాఠాలు వినేందుకు చక్కటి అవకాశం

# ఫుడ్ పాయిజన్ కు కారణమైన కరీంనగర్ శ్రీ చైతన్య కాలేజ్ హాస్టల్ ను మూసివేయాలి




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జూన్ 30** కరీంనగర్ నగరంలోని మంకమ్మతోటలో ఉన్న శ్రీ చైతన్య కళాశాల హాస్టల్ లో విద్యార్థులు తిన్న టిఫిన్ ఫుడ్ పాయిజన్ కావడం వల్ల విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని వీరిని రాఘవేంద్ర హాస్పిటల్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బోనగిరి మహేందర్ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణ పల్లి యుగంధర్ నగర కార్యదర్శి చెంచల మురళి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తిప్పార పురోహిత్ నగర కార్యదర్శి వినయ్ సాగర్ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చెంచల నవీన్ ఏఐఎస్ఎఫ్ నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి వినయ్ పరామర్శించారు. అనంతరం శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ కళాశాల ముందు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థి యువజన నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో విచ్చల విడిగా ప్రైవేట్ హాస్టల్ లు నెలకొన్నాయని వీటిని పర్యవేక్షించే అధికారులే లేకపోవడం వల్ల ఇష్టానుసారం నిర్వహిస్తున్నారని ఎవరు కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని శ్రీ చైతన్య కాలేజీలో జరిగిన సంఘటన దీనికి ఉదాహరణ అని ఆయన ఆరోపించారు. లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ కళాశాలలో తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వీరిని నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు రోజు ఇచ్చే ఆహారంలో నాణ్యత లోపిస్తుందని నాణ్యత ప్రమాణాలు పాటించని కాలేజీ హాస్టల్ యాజమాన్యం వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. కనీసం నెలకు ఒకసారి అయినా ఫుడ్ సేఫ్టీ అధికారులు మున్సిపల్ అధికారులు వసతి గృహాలను సందర్శిస్తే వీరు ఇచ్చే ఆహారం ఏ విధంగా ఉంటుందో అర్థమవుతుందని అన్నారు. నగర కేంద్రంలో విచ్చలవిడిగా ఇష్టారాజ్యంగా ప్రైవేట్ కళాశాలల హాస్టల్ లలో రాత్రి మిగిలిన అన్నాన్ని కిచిడి గా మార్చుతున్నారని పరిశుభ్రత పాటించకుండా నాణ్యత లేని నిత్యావసర వస్తువులను నాసిరకం వాడుతున్నారని దింతో విద్యార్థులకు నష్టం జరిగిందని అన్నారు. ఇంత జరిగినా కానీ శ్రీ చైతన్య కళాశాల చైర్మన్ అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించకపోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కిందిస్థాయి అధికారులకు ఆదేశించి ప్రతి హాస్టల్లో తనిఖీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల కు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. లేని పక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు




**ఢిల్లీ:** కొన్ని రోజుల పార్లమెంటు సమావేశాలు సోమవారం(జులై 1) తిరిగి ప్రారంభమవుతున్నాయి. సభలో బలమైన ప్రతిపక్షం ఉండటం.. ఎన్డీయే సర్కార్‌కి తలనొప్పిగా మారింది. నీట్ పేపర్ లీకేజీ అగ్నిపథ్ పథకంలో మార్పులు, నిరుద్యోగం తదితర అంశాలపై సభలో చర్చ జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి.

సభ ప్రారంభం కాగానే తొలుత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బీజేపీ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ చర్చను ప్రారంభిస్తారు.ఆ తర్వాత మరోసభ్యుడు బన్సూరి స్వరాజ్ తీర్మానాన్ని బలపరుస్తారు. రాజ్యసభలో ఇదే అంశంపై చర్చకు 21 గంటలు కేటాయించారు. లోక్‌సభలో చర్చకు 16 గంటల సమయం కేటాయించగా, మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై ప్రసంగిస్తారు.

ఇదిలా ఉండగా నీట్ పేపర్ లీకేజీలపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. నిర్వహించిన పరీక్షకు దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఫలితాలు జూన్ 4న ప్రకటించారు. అయితే ఈ పరీక్షల్లో 60కిపైగా అభ్యర్థులకు ఫస్ట్ ర్యాంక్ రావడంతో పేపర్ లీకేజ్ జరిగిందని అనుమానాలు వెలువడ్డాయి. బిహార్, జార?ండ్ రాష్ట్రాల్లో పేపర్ లీకేజ్ జరిగినట్లు నిర్ధారణ అయింది. నీట్ అంశంపై ధన్యవాద తీర్మానంలో భాగంగా సభలో చర్చ జరగాల్సి ఉంది. నీట్‌పై చర్చకు ప్రతిపక్షాలు పిలుపునివ్వడంతో రాజ్యసభలో కూడా పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే తోటి సభ్యులతో కలిసి వెల్ ఆఫ్ హౌస్‌లో నిరసన తెలిపారు. అయితే కాంగ్రెస్ ఎంపీ ఫూలో దేవి నేతమ్ రాజ్యసభలో నినాదాలు చేస్తూ స్పృహతప్పి పడిపోయారు. ఆమెను రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు.

# కొంప ముంచిన గూగుల్ మ్యాప్స్



**కాసరగోడ్:** గూగుల్ మ్యాప్స్‌ని నమ్ముకుని ముందుకెళ్తే ఇక అంతే అనేలా మారుతున్నాయి పరిస్థితులు. మ్యాప్ లొకేషన్ రోడ్డుని కాకుండా గోతులు, నదుల్లోకి చూపించడమే ఇప్పుడు అతి పెద్ద సమస్యగా మారింది. తాజాగా కేరళలో ఇలాంటి మరో ఘటన జరిగింది. కాసర్‌గోడ్ జిల్లాలో గూగుల్ మ్యాప్స్‌ని నమ్ముకున్న ఇద్దరు యువకులు కారుతోసహా నేరుగా వాగులోకి దూసుకెళ్లారు. అయితే వారి వాహనం నదిలోకి వెళ్లకుండా చెట్టు అడ్డుపడటంతో సురక్షితంగా బయటపడ్డారు. బాధితులలో ఒకరైన అబ్దుల్ రషీద్.. గూగుల్ మ్యాప్ తప్పుగా చూపడంతోనే తాను కారుని నదిలోకి తీసికెళ్లినట్లు చెప్పాడు. తమకిది పునర్జన్మే అని భావోద్వేగానికి లోనయ్యాడు.

**మే నెలలో..**

ఇలాంటి ఘటనే మే నెలలోనూ జరిగింది. హైదరాబాద్‌కు చెందిన నలుగురు ఎస్‌యూవీ (ఫోర్డ్ ఎండీవర్)లో కేరళ టూర్ వెళ్లారు. ఇడుక్కి నుంచి అలప్పుజకు బయలుదేరారు. మార్గం తెలియకపోవడంతో గూగుల్ మ్యాప్స్ ఆధారంగా వాహనం నడుపుతున్నారు. రాత్రివేళ కావడం, వర్షం పడుతుండటంతో దారి కనిపించడం కష్టంగా ఉంది. కురప్పంతర ప్రాంతానికి చేరుకోగానే గూగుల్ మ్యాప్స్ రోడ్డు వైపు కాకుండా కాలువ వైపు వెళ్లాలని సూచించింది. వర్షం పడుతుండడంతో రోడ్డుపై నీరు నిలిచి ఉండవచ్చని భావించి కారు నడుపుతున్న వ్యక్తి మ్యాప్స్‌లో సూచించిన వైపు పోనిచ్చాడు. దాంతో కారు కాలువలోకి వెళ్లిపోయింది. అక్కడ లోతుగా ఉండడంతో కారు అద్దాల నుంచి బయటకొచ్చిన వారిని, స్థానికులు గమనించి కాపాడారు. కారు నీటిలో 150మీటర్ల మేర కొట్టుకుపోయింది. పోలీసులు, స్థానికులు కలిసి కారును బయటకు తీశారు. సైన్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతుండటంపై సామాన్య పౌరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఉత్తర కర్ణాటక అభివృద్ధికి రాష్ట్ర విభజన అనివార్యం

### మరో వివాదానికి తెరలేపిన చంద్రశేఖర స్వామిజీ



**బెంగళూరు:** విశ్వ ఒక్కలిగ మహా సంస్థానం మఠాధిపతి చంద్రశేఖరస్వామిజీ రెండు రోజుల వ్యవధిలో మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కెంపేగౌడ జయంతిలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య సభలో ఉండగానే సీఎం పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మరింతమంది డీసీఎం పదవులకు అవకాశం కల్పించాలనే డిమాండ్ సాగుతున్న తరుణంలో స్వామిజీ వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ వివాదంపై శనివారం ఓ మీడియాతో మాట్లాడిన సందర్భంలోనే చంద్రశేఖర్‌స్వామిజీ ఉత్తర కర్ణాటక అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర విభజన జరగాల్సిందే అన్నారు. కర్ణాటకను ఉత్తర కర్ణాటక, దక్షిణ కర్ణాటకగా విభజన చేయాలని కోరారు. అప్పుడే వెనుకబడిన ఉత్తర కర్ణాటకలో అభివృద్ధి పనులు సాధ్యమవుతాయని అన్నారు. ఉత్తర కర్ణాటకను ప్రత్యేక రాష్ట్రం చేయాలని పలుమార్లు డిమాండ్ చేసిన మాజీ మంత్రి ఉమేశ్‌కత్తి వ్యాఖ్యలను గుర్తు చేశారు. రాష్ట్రాన్ని విభజించాలని డిమాండ్ చేసే స్వామిజీ బెంగళూరు విషయంలో మాత్రం ఆచితూచి వ్యవహరించారు. బెంగళూరు నగరాన్ని విభజన చేయరాదని అన్నారు. కెంపేగౌడ అంటే బెంగళూరు అని, ఓ మంచి నగరం కావాలనే కెంపేగౌడ ఆశయాన్ని పాడుచేయరాదని పేర్కొన్నారు. పాలన, లేదా ఇతర కారణాలు చూపి బెంగళూరు విభజన సరికాదన్నారు. ఇదే సందర్భంలోనే ముఖ్యమంత్రి పదవిని సిద్దరామయ్య వదులుకుని డీకే శివకుమార్‌కు అప్పగించాలన్న ఆయన ప్రతిపాదనను సమర్థించుకున్నారు. తాను డీకే శివకుమార్ కష్టం చూశానని, రాష్ట్రంలో 135 మంది ఎమ్మెల్యేల విజయం వెనుక ఆయన కష్టం ఉందని తెలిపారు. పార్టీ కోసం ఎవరు కష్టపడ్డారో వారికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం సముచితం అన్నారు. డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలనేది తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## నీట్ వివాదంపై చర్చకు సిద్ధం : షాజియా ఇల్మీ




నీట్ పరీక్ష అంశంపై బీజేపీ నేత షాజియా ఇల్మీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరుగుతున్నదని, ఈ వివాదంపై రాజకీయ స్టంట్‌లు, పరస్పర విమర్శలు మాని చిత్తశుద్ధితో చర్చించాల్సిన అవసరం ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ఇది తీవ్రమైన అంశమని, నీట్ వివాదంతో లక్షలాది విద్యార్థులు, వారి తల్లితండ్రులు కలత చెందుతున్నారని చెప్పారు. ఈ అంశంపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత తీసుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై చర్చించేందుకు బీజేపీ, కేంద్ర ప్రభుత్వ బాధ్యులెవరూ వెనక్కిమళ్లడం లేదని పేర్కొన్నారు. నీట్ రగడపై చర్చించేందుకు తాము సిద్ధమని, సంప్రదింపుల ద్వారా ఈ అంశాన్ని చక్కదిద్దేందుకు తాము ముందుకొస్తామని ఆమె తెలిపారు. కాగా, నీట్ వ్యవహారంపై బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ స్పందించారు. నీట్ అంశం పై తాము మౌనం దాల్చలేదని, చర్యలు తీసుకుంటున్నామని, నిందితులను అరెస్ట్ చేస్తున్నామని చెప్పారు. పట్నాలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ మాదిరిగా తాము మాటలకే పరిమతం కాదని పేర్కొన్నారు. తాము మాటలకు పరిమితం కాకుండా కార్యాచరణ చేపడతామని చెప్పారు. దేశంలో ఎమర్జెన్సీ విధించిన 50 ఏండ్ల తర్వాత కూడా కాంగ్రెస్ తన తప్పిదానికి క్షమాపణలు చెప్పడం లేదని దుయ్యబట్టారు.ఇక అంతకుముందు నీట్ వివాదంపై కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ స్పందించారు. నీట్ రగడపై పార్లమెంట్ వేదికగా తాము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు. ఈ ఎన్టీఏ (నేషన ల్ టెస్టింగ్ ఏజెన్సీ) ఏం చేస్తుందనే విషయంపై తమ డిమాం డ్లను లోక్‌సభ, రాజ్యసభ ముందుంచుతామని చెప్పారు.

# ఇకపై ఆన్‌లైన్‌లో నీట్ పరీక్ష.. కేంద్ర ప్రభుత్వ యోచన!




నీట్–యూజీ పరీక్షకు సంబంధించిన పేపర్ లీకేజీ వివాదం దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కొత్త ఆలోచన చేస్తున్నది. నీట్ పరీక్షను పెన్, పేపర్ పద్ధతిలో ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్‌లో నిర్వహణ కుగల సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. కేంద్రం ఆన్‌లైన్ నీట్ నిర్వహణ కోసం చేస్తున్న యోచన గురించి ఓ జాతీయ మీడియా సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం నీట్ పరీక్ష పెన్, పేపర్ విధానంలో జరుగుతున్నది. ఈ విధానంలో అభ్యర్థులు ఓఎమ్మార్ షీట్‌లో తమ సమాధానాలను మార్క్ చేయాల్సి ఉంటుంది. అయితే నీట్‌లో అక్రమాలను అరికట్టేందుకు ఇకపై ఆన్‌లైన్ విధానమే సరైనదని కేంద్రం యోచిస్తోందని, దీనిపై చర్చించేందుకు కేంద్రం గత వారం కనీసం మూడు ఉన్నతస్థాయి సమావేశాలను ఏర్పాటు చేసిందని ఆ మీడియా కథనం పేర్కొంది.

## పిఈటి పూల నాగయ్య సేవలు అనిర్వచనీయం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూన్ 30** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ లో సాంస్కృతిక కార్యదర్శి వ్యాఖ్యాత చింతకింది కృష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పూల నాగయ్య పిఈటి నుండి ఫిజికల్ డైరెక్టర్ గా పదోన్నతి పొందడం హర్షణీయమన్నారు. నాగయ్య శిష్యరికంలో ఎంతోమంది ఉద్యోగాలు పొందటమే కాకుండా ఉన్నత స్థాయిలో నిలిచారని కొనియాడారు. ఫ్రెండ్స్ క్లబ్ ద్వారా రాష్ట్ర స్థాయిలో అనేక మందికి వ్యాయామంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం పూల నాగయ్య దంపతులను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు విశ్రాంత ఉపాధ్యాయుడు మంద సోమరాజు పరిగెల రాములు ఆలేరు యాదగిరిగుట్ట ఎంపీపీలు గంధమల్ల అశోక్ చీర శ్రీశైలం జనగాం ఉపేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి పూల శ్రవణ్ కుమార్ పాశికంటి శ్రీనివాస్ పాక్స్ డైరెక్టర్ కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ గంగదారి శ్రావణ్ కుమార్ పోతుగంటి సంపత్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు బీబీనగర్ లక్ష్మణ్ బొమ్మెన మల్లేశం గంధమల్ల కుమార్ సురేందర్ చిన్న విజయ్ కుమార్ యాట సందీప్ చంద్రకుమార్ జెట్ట మధు కానుగు మహేష్ సూర్య కుమార్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై దాడులు ఆమోదయోగ్యం కాదు

### వీధి తీర్పు వీడియోపై అధిర్ రంజన్ ఫైర్

పశ్చిమ బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌లో ఓ మైనారిటీ మహిళపై దాడి ఘటనను కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరి ఖండించారు. ఏ వర్గానికి, కులానికి చెందిన మహిళలపైనా దాడులు ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడ్డాయని, రాష్ట్రంలో పాలక పార్టీ అధిక సీట్లు గెలుపొందింది..అయినా ప్రభుత్వం ఎందుకు రాష్ట్రంలో హింసకు తావిస్తోందని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల అనంతరం ఏ రాష్ట్రంలోనూ చూడనన్ని ఇలాంటి అరాచక ఘటనలు ఇక్కడే ఎందుకు జరుగుతున్నాయని నిలదీశారు. మహిళలపై దాష్టీకం ప్రదర్శించే హక్కు ఏ ఒక్కరికీ లేదని ఆయన పేర్కొన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్ ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో జనం చుట్టూ గుమిగూడి చూస్తుండగా మహిళను ఒక వ్యక్తి దారుణంగా కొట్టాడు. మరో వ్యక్తిపై కూడా అక్కడున్న వారు దాడి చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ‘వీధి తీర్పు’పై విమర్శలు వెల్లువెత్తాయి. దెబ్బలు తాళలేక మహిళ బాధతో అరుస్తున్నా ఆ వ్యక్తి కొట్టడం ఆపలేదు. కింద కూర్చొన్న వ్యక్తిని కూడా అతడు కొట్టాడు. గుంపులోని వారంతా కళ్లప్పగించి దాడిని చూశారు. జనం దాడిని ఆపడానికి ప్రయత్నించకపోగా కొట్టిన వ్యక్తికి అండగా నిలిచారు. మరో వ్యక్తి కూడా ఆ మహిళ జట్టుపట్టుకుని కాళ్లతో తన్నాడు. అయితే ఆ మహిళతో పాటు వ్యక్తిని బహిరంగంగా ఎందుకు కొట్టారో అన్నది తెలియరాలేదు.

## జనం చూస్తుండగా మహిళను దారుణంగా కొట్టిన వ్యక్తి

**కోల్‌కతా:** జనం చుట్టూ గుమిగూడి చూస్తుండగా మహిళను ఒక వ్యక్తి దారుణంగా కొట్టాడు. మరో వ్యక్తిపై కూడా అక్కడున్న వారు దాడి చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ‘వీధి తీర్పు’పై విమర్శలు వెల్లువెత్తాయి. పశ్చిమ బెంగాల్ ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో ఈ సంఘటన జరిగింది. కొంతమంది జనం గుంపుగా చుట్టూ చేరారు. ఒక వ్యక్తి కర్రల కట్టతో మహిళను పదేపదే కొట్టాడు. దీంతో బాధతో ఆమె అరిచింది. అయినప్పటికీ ఆ వ్యక్తి కొట్టడం ఆపలేదు. కింద కూర్చొన్న వ్యక్తిని కూడా అతడు కొట్టాడు. గుంపులోని వారంతా కళ్లప్పగించి దీనిని చూశారు. దాడిని ఆపడానికి ప్రయత్నించకపోగా కొట్టిన వ్యక్తికి అండగా నిలిచారు. మరో వ్యక్తి కూడా ఆ మహిళ జట్టుపట్టుకుని కాళ్లతో తన్నాడు. అయితే ఆ మహిళ, ఒక వ్యక్తిని బహిరంగంగా ఎందుకు కొట్టారో అన్నది తెలియలేదు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో బెంగాల్‌లోని మమతా బెనర్జీ ప్రభుత్వంపై బీజేపీ, సీపీఎం మండిపడ్డాయి. ‘ పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ పాలనకు సంబంధించిన వికృత రూపం ఇది. ఒక మహిళను నిర్దాక్షిణ్యంగా కొట్టారు. వీడియోలోని వ్యక్తి జేసీబీగా పాపులర్ అయిన తాజెముల్. ‘ఇన్సాఫ్’ ద్వారా సత్వర న్యాయం అందించడంలో ప్రసిద్ధి. చోప్రా ఎమ్మెల్యే హమీదుర్ రెహమాన్‌కు సన్నిహితుడు’ అని బీజేపీ ఐటీ సెల్ ఇన్‌చార్జ్ అమిత్ మాల్వియా ఎక్స్‌లో ఆరోపించారు. మరోవైపు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ మహ్మద్ సలీం కూడా ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజాకోర్టు కంటే ఇది దారుణంగా ఉందని విమర్శించారు. అయితే ఈ సంఘటనపై టీఎంసీ ఇంకా స్పందించలేదు. కాగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ఉపేంద్ర ద్వివేది

**ఢిల్లీ:** భారత ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2022 మేలో జనరల్ మనోజ్ పాండే ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టగా.. ఆయన ఇటీవలే రిటైర్ అయ్యారు. ద్వివేది ఇదివరకు ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా పని చేశారు. పరమ విశిష్ట అతి విశిష్ట సేవా పతకాలు, 3 జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్‌ఛార్జ్ కమెండేషన్ కార్డ్‌లు ఆయన్ని వరించాయి. ద్వివేది మధ్యప్రదేశ్ నివాసి. ఆయన రేవాలో సైనిక్ స్కూల్‌లో చదువుకున్నారు. 1981 జనవరిలో నేషనల్ ఢిఫెన్స్ అకాడమీలో చేరారు. 1984 డిసెంబర్‌లో జమ్ముకశ్మీర్ రైఫిల్స్18వ బెటాలియన్‌లో నియమితులయ్యారు. తరువాత కశ్మీర్ లోయలో కమాండర్‌గా విధులు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ క్రీడాకారుడిగా, ఇండియన్ మిలిటరీ అకాడమీ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో రాణించారు. ఫిజికల్ ట్రైనింగ్ కోర్సులో బంగారు పతకాన్ని అందుకున్నారు. కశ్మీర్ లోయలో, రాజస్థాన్ ఎడారులలో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలలోటాలియన్‌కు నాయకత్వం వహించారు. ఈశాన్య ప్రాంతంలో కమాండ్ నియామకాలను చేపట్టారు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను తగ్గించడానికి వ్యూహాలు రచించారు. భారత సైన్యాన్ని అత్యాధునిక ఆయుధాలతో ఆధునికీకరించేందుకు కృషి చేశారు. సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన సునీతా ద్వివేదిని ఆయన వివాహం చేసుకున్నారు. సునీతా ద్వివేది భోపాల్‌లోని దివ్యాంగ చిన్నారుల కోసం ఆరుషి అనే సంస్థను స్థాపించారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

**మనోజ్ పాండే...**

పదవీ విరమణ చేసిన ఆర్మీ చీఫ్ జనరల్ పాండే, కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ నుండి ఆర్మీ చీఫ్ అయిన మొదటి అధికారి. ఆయన నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. జనరల్ పాండే 1982 డిసెంబర్‌లో కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్‌లో నియమితుడయ్యాడు. జమ్ముకశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వెంట పల్లన్‌వాలా సెక్టార్‌లో ఆపరేషన్ పరాక్రమ్ సమయంలో ఆయన ఇంజనీర్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించారు.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# నేడు రాష్ట్రవ్యాప్తంగా
# పింఛన్ల పండగ

- ఉదయం 6 గంటల నుంచి పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు
- జిల్లావ్యాప్తంగా పింఛన్ల పంపిణీ చేయనున్న 8,500 ఉద్యోగులు
- జిల్లాలో 313757 మంది లబ్ధిదారులకు రూ.214.50 కోట్లు పంపిణీ
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ




**(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, జూన్ 30)**

రాష్ట్రవ్యాప్తంగా సోమవారం తెల్లవారుజామున నుండి పండగ వాతావరణంలో సామాజిక పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి పింఛన్ల పంపిణీ పై అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో పింఛన్ల పంపిణీకి సంబంధించిన వివరాలను డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి ప్రజాప్రతినిధులకు వివరించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 6 గంటల నుండి సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానున్నదని పేర్కొన్నారు. ఒక్క రోజులోనే నూరు శాతం పింఛన్ల పంపిణీ చేయాలని లక్ష్యంతో జిల్లా యంత్రాంగం సమయత్తమైనట్లు ఆయన వివరించారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్లు అందజేయనున్నట్టు వివరించారు. జిల్లాలో 313757 మంది లబ్ధిదారులకు రూ. 214.50 కోట్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి కట్టుబడి పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. ఎన్నికల (తరువాయి 4లో...)



# మెగా మెడికల్ క్యాంపుకు ప్రజలలో విశేష స్పందన

### వైద్య శిబిరానికి 5,260 ఓపీలు
### దగ్గరుండి వైద్య పరీక్షలు నిర్వహించిన దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జూన్ 30)**

దర్శి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆధ్వర్యంలో దర్శి పట్టణంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఆదివారం దర్శి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణములో నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ కు నియోజకవర్గ ప్రజలలో విశేష స్పందన లభించింది. ముందుగా ఈ కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మి మెడికల్ క్యాంప్ ప్రారంభించగా దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ప్రారంభించారు. 20 మంది డాక్టర్లతో మెడికల్ క్యాంప్ ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ల బృందం విశ్రాంతి లేకుండా వైద్యసేవలు అందించారు. ఉచిత మందులు, మెడికల్ కిట్లు అందజేశారు. వైద్య సేవలు వినియోగించుకొనేందుకు వచ్చిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ వచ్చిన వారికి ఫుడ్ పాకెట్స్, ఫ్రూట్స్, మంచినీటి సౌకర్యం అందించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించటం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. వైద్య శిభిరంలో దాదాపు 5260 ఓపిలు నమోదు అయ్యాయని అంతే కాకుండా బందు మిత్రులతో, పార్టీ శ్రేణులతో ఈ మంచి కార్యక్రమానికి 4



# అన్న క్యాంటిన్లకు తెలుగు మహిళ ఆర్థిక సహాయం

### రూ.1 లక్ష నగదును ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కు అందజేత



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 30)**

పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకం పునఃప్రారంభించనున్న అన్న క్యాంటిన్ల కోసం ఒంగోలుకు చెందిన తెలుగు మహిళ చెరుకూరి విజయలక్ష్మి దాతృత్వం చాటారు. తన వంతుగా రూ.1 లక్ష సహాయాన్ని ఆదివారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఆయన సతీమణి దామచర్ల నాగ సత్యలతకు అందజేశారు. అన్న క్యాంటిన్లు తిరిగి ఏర్పాటు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసు న్న కృషిలో తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ విజయలక్ష్మి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమెని దామచర్ల దంపతులు అభినందించారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా పునఃప్రారంభం కానున్న అన్న క్యాంటిన్లు పేద వారికి తీరుస్తాయని అన్నారు. అందుకోసం అవసరమైన ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. (తరువాయి 4లో...)

### పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి
### సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని, హెూమ్ గార్డ్‌ను సన్మానించి అత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

# రిటైర్‌మెంట్ వృత్తికే కానీ వ్యక్తిత్వానికి కాదు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 30)**

పోలీసు శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన 4 ఎస్ఐలు, 1 ఏఎస్ఐ, 1 హెూమ్ గార్డ్ లను ఆదివారం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే కానీ తన వ్యక్తిత్వానికి కాదని, సుదీర్ఘ కాలం పాటు విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను, కఠిన పరిస్థితులను ఎదుర్కొని ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా ముగించడం ఆనందదాయకమని, పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు



క్రమశిక్షణ, ఎంతో నిబద్ధత, అంకితభావంతో బాధ్యతాయుతంగా జిల్లా పోలీస్ శాఖకు అందిం చిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచు కుం టుందన్నారు. పోలీస్ శాఖలో సేవలు అందిం చుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేకమైన ధన్య వాదాలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని, పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రిటైర్ అయిన యస్.శారా కుమారి కేవీ నరస రాజు, యస్.కమ లాకర్, జి.కృష్ణయ్య, కె సుబ్బారావు, కె రవీంద్రబాబులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, డీసీఆర్బీ సీఐ బీమా నాయక్, పిసిఆర్ సీఐ వెంకటేశ్వరరావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# నీటి కుంట పడి చిన్నారులు మృతి



**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జూన్ 30)**

నీటికుంటలో పడి చిన్నారులు మృతిచెందిన ఘటన ఆదివారం దర్శి మండలం వీరాయపాలెం గ్రామంలో ఈ విషాదం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే పొదిలి మండలం వేలూరు గ్రామానికి చెందిన దర్శాసి (10 సం), అద్దంకి మండలం వెలమూరిపాడు గ్రామానికి చెందిన పులిమి రాఘవ (12 సం) చిన్నారులు తూర్పు వీరాయపాలెం గ్రామంలోని అమ్మమ్మ ఇంటికి వచ్చినప్పుడు ఈ సంఘటన చోటు చేసుకోంది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని నీటి కుంటలో నుంచి చిన్నారులను బయటకి తీశారు. సంఘటన తెలిసి బంధువులు, గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు.



# నేడు రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పండగ





ముందు ప్రకటించిన విధంగా 3వేలు ఉన్న సామాజిక పింఛన్లు 4 వేలకు పెంచడమే గాక ప్రకటించిన నాటి నుండి ఏప్రిల్ మే జూన్ నెలలకు సంబంధించి వెయ్యి రూపాయలు చొప్పున రూ.3వేల రూపాయలతో మొత్తం రూ.7000 రూపాయలు ఇవ్వనున్నట్టు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, గత ప్రభుత్వ తప్పిదాల వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని మంత్రి పేర్కొన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. 2019 ఫిబ్రవరిలో తాను మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలోని మున్సిపాలిటీలు అభివృద్ధికి రూ. 5300 కోట్లతో ఒక ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగిందన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో గత ప్రభుత్వం అదే ప్రాజెక్టుకు కేవలం 240 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు వివరించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్రం నుండి రావాల్సి ఉన్నా గత ప్రభుత్వం నిధులకు సంబంధించిన బిల్లులు కేంద్రానికి అందించకపోవడంతో రాష్ట్రానికి రావాల్సిన రూ.1000 కోట్ల నిధులు ఆగిపోయాన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్లపై ముఖ్యమంత్రి కి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మంత్రి నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రతినెల ఒకటి నుంచి ఐదో తేదీ వరకు కూడా పింఛన్లు ఇచ్చే వారిని, అలా కాకుండా ఒకటి రెండు రోజుల్లోనే ప్రతి ఒక్క లబ్ధిదారునికి పింఛన్లు అందించేందుకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. గ్రామస్థాయి సర్పంచ్ నుంచి జిల్లా స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిన లేఖతో పింఛన్లను పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు అందరూ వేగంగా పింఛన్లను లబ్ధిదారుల ఇంటికి చేర్చాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మెగా మెడికల్ క్యాంపుకు ప్రజలలో విశేష స్పందన








అనూహ్య స్పందన లభించిందని ఆమె అన్నారు. రాజకీయాలకోసం కాకుండా ప్రజలకోసం ప్రజల అవసరాల కోసం ఈ మంచి మెడికల్ క్యాంప్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టటం ప్రజానేత నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ మెడికల్ క్యాంప్ కు అనూహ్య స్పందన లభించిందని అన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని ఇది తొలి అడుగు మాత్రమేనని ప్రజా సేవకై నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ ప్రజల అవసరతలకు అందుబాటులో ఉంటానని ఆమె అన్నారు. అదేవిధంగా దర్శి నియిజకవర్గంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి దర్శిని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు. మెదటిగా దర్శిలోని డ్రైవింగ్ స్కూల్ కు నిధులు చేసి ప్రారంభించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగరపంచాయతీ ఛైర్మెన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటిన్లకు తెలుగు మహిళ ఆర్థిక సహాయం

కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్, కాపు సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్, టీడీపీ నాయకులు ఎద్దు శశికాంత్ భూషణ్, బండారు మదన్, గోరంట్ల శ్రీనివాసరావు, న్యాయవాది పర్చూరి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్‌మెంట్ వృత్తికే కానీ వ్యక్తిత్వానికి కాదు






# నేడు బొల్లా మాల్యాద్రి చౌదరి జయంతి



(షణ్ముఖ వెలుగు, పామూరు, జూన్ 30)

జులై 1వ తేదీన పామూరు మాజీ జెడ్పీటీసీ సభ్యులు స్వర్గీయ బొల్లా మాల్యాద్రి చౌదరి జయంతి సందర్భంగా పామూరు మండల టీడీపీ పార్టీ కార్యాలయంలో ఉదయం 11గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, సీఎస్‌పురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహ రావు తెలిపారు. అనంతరం స్థానిక 30 పడకల హాస్పిటల్ రోగులకు బ్రెడ్స్, ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ, బిఎంసీ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# సీఐ రామ నాయక్‌ను సత్కరించిన యరవ శ్రీనివాసులు, పిడుగు శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, జూన్ 30)

ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ చేతుల మీదుగా అభినందనీయ పత్రాన్ని అందుకున్న పామూరు సిఐ రామ్ నాయక్‌ను మండల టిడిపి నాయకులు యరవ శ్రీనివాసులు, పిడుగు శ్రీనివాసులు సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నందుకు ప్రకాశం జిల్లా ఎస్పీ డాక్టర్ గరుడు సుమిత్ సునీల్ ప్రశంస పత్రం అందుకున్నందుకు సిఐ రామ్ నాయక్ కు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఐ రామ్ నాయక్ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# జూలై 1న జరిగే పెన్షన్ల పంపిణీలో టీడీపీ నాయకులు పాల్గొనాలి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 30)

జులై 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రతి తెలుగుదేశంపార్టీ నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం పిలుపునిచ్చింది. మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు, డివిజన్, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, డివిజన్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జులు, అన్ని పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. 18 గ్రామాలలో , 26 డివిజన్‌ల పరిధిలో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసి (టెస్ట్ మోనియల్స్) సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలన్నారు. జూలై 1వ తేదీ సోమవారం మొత్తం టిడిపి నాయకులందరూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పైనే ఉండాలన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయ కమిటీ సమావేశం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 30)

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానంలో ఆదివారం నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుందూరు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగబోయే నిత్య పూజ దీపలంకరణను , దేవస్థానం కార్యకలాపాల గురించి చర్చించారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ఏర్పర్చి ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో శింగరాజు మాలకొండేశ్వరరావు, మాకినేని సాయిరాం, ఉప్పాల సుబ్బారావు, మారెళ్ల ఉమాకాంత్, పులి శ్రీనివాసరెడ్డి, నున్నా కృష్ణ, ఈర్ల విజయరామరాజు, మాలకొండయ్య, నరసింహారావు, సుబ్బారెడ్డి, నరసయ్య, రఘురామిరెడ్డి, శ్రీను, ఆడిటర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జులై 1న ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 30)

వృద్ధాప్య, వితంతు పెన్షన్లను ఏప్రిల్ నెల నుండే రూ.4వేలకు పెంచి గడిచిన 3నెలలకు సంబంధించిన రూ.3వేలతో ఈనెల రూ.4వేలు కలిపి రూ.7వేల పెన్షన్‌ను జూలై 1న అందజేస్తున్నట్లు కె అగ్రహారం సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్ తెలిపారు. జూన్ ఒకటో తేదీ ఉదయం 6 గంటలకు సచివాలయ సిబ్బందితో పాటు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అర్హులైన పింఛన్‌దారులకు నగదు ఇప్పించాలని కోరారు.

## మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 30)

పట్టణంలోని 16వ బ్లాక్, భగత్‌సింగ్ కాలనీలో ఏపిఎస్ఎస్ఎస్ మహిళా స్వచ్ఛంధ సేవా అధ్యక్షులు కవలకుంట్ల ఝాన్సీకి ఆదివారం సాయంత్రం భగత్‌సింగ్ కాలనీలో మార్కాపురం పట్టణానికి చెందిన మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ మార్కాపురం కన్వీనర్ గుంటక వనజాక్షి ఆధ్వర్యంలో, 16వ బ్లాక్ కౌన్సిలర్ దారివేముల హర్షితలు రెండు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుంటక వనజాక్షి మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా కుట్టుమిషన్లను అందిస్తున్నట్లు తెలిపారు. 16వ బ్లాక్ కౌన్సిలర్ దారివేముల హర్షిత మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. మహిళలు ఆర్థికంగా చేయూతను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరె వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుంటక చెన్నారెడ్డి, నూకాని సుజాత, పి స్వప్న, ఎన్ లీలావతి, ఓ భాగ్యలక్ష్మి, కె మల్లీశ్వరి, కె భాగ్యలక్ష్మి, సిహెచ్ కృష్ణవేణి, వై శ్యామల, వై నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షుడు వెంకట రాజుకు సన్మానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 30)

ఈ నెల 30వ తేదీన దాదాపు 38 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొన్ని వేల మందికి విద్యాభోదన చేసి ఈ నెల 30న ఉద్యోగవిరమణ చేసిన “దాసరి వెంకటరాజును జిల్లా పీఆర్‌టీయూ శాఖ అధ్యర్యంలో నెల్లూరు నగరంలోని కిలారి తిరుపతి నాయుడు కల్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మిట్టా కృష్ణయ్య, గిరిప్రసాద్, కారణానిది మూర్తి, శ్రీనివాస రాజు, నాగేంద్ర కుమార్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ రాజకీయ నాయకులు చెవూరు విజయమోహనరెడ్డి పాల్గొని రాజుకి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాటకం తిరుమలయ్య ప్రధాన కార్యదర్శి, పీఆర్‌టీయూ జిల్లా శాఖ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లపై పని భారం తగ్గించాలి

### ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఆశాల సంక్షేమానికి వెంటనే జీవోలు విడుదల చేయాలి
### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 30)

ఆశా వర్కర్లపై పని భారం తగ్గించి, ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఆశాల సంక్షేమానికి వెంటనే జీవోలు విడుదల చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోంలో ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రకాశం జిల్లా శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ తరగతులలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల ఆరోగ్యం



పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నా వారి బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. కరోనా సమయంలో ఆశాలు ప్రాణాలు పణంగా పెట్టి ఇంటింటికి తిరిగి వైద్య సేవలను అందించారన్నారు. గర్భిణీలు బాలింతలు ,శిశువుల సంరక్షణలో ఆశాల పాత్ర కీలకమని అత్యవసర సమయాలలో వారి పాత్ర మరువలేనిదన్నారు.మహిళలైన ఆశాలకు మహిళా ఉద్యోగులకు ఇస్తున్న సెలవులు, మెడికల్ లీవ్స్,మెటర్నిటీ లీవ్స్ సౌకర్యం లేదన్నారు. సచివాలయం,విలేజీ హెల్త్ క్లినిక్స్ లో ప్రతిరోజు అందుబాటులో ఉండాలనే ఒత్తిడులుపై పోరాడుతుంటే పి.హెచ్.సి.లలో డ్యూటీలు వేయడం దుర్మార్గమన్నారు. ఫీల్డ్ డ్యూటీలో ఉండాల్సిన ఆశాలను ఆఫీసులకు పరిమితం చేస్తూ క్షేత్రస్థాయిలో వ్యాధులు ప్రబలితే ఆశాలను బాధ్యులను చేస్తున్నారన్నారన్నారు.ఫీల్డ్ వర్క్ రికార్డులను ప్రభుత్వం సరఫరా చేయకుండా ఆశాలతో కొనిపించడం దారుణమ న్నారు. ఆశాల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వారికి సంబంధంలేని అదనపు పనులతో వారిపై పని భారం పెంచి కనీస వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. పనికి పనిచేయని సెల్‌ఫోన్లు నిరంతరం వేధింపులు సమస్యలతో ఆశాలు సతమతమవుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. నూతన ఏర్పడిన ప్రభుత్వం ఆశాల సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి తగిన జీవో విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు సిఐటియు జిల్లా నాయకురాలు ఎస్ పద్మ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా తరగతుల కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి కల్పన, యం పరిశుద్ధం, యం పద్మ, సుశీల, సిఫోరా, విశ్రాంతమ్మలు, తదితరులు పాల్గొన్నారు.



# 6న ఇంజినీరింగ్, మెడికల్ మాక్ వెబ్ కౌన్సెలింగ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 30)

వెబ్ కౌన్సెలింగ్‌కి హాజరు కానున్న ఇంజినీరింగ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ఒంగోలు బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థ ఆధ్వర్యంలో జూలై 6 తేదీ శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఒంగోలు పట్టణంలోని గుంటూరు రోడ్డులోని ఏ1 ఫంక్షన్ హాల్లో ప్రత్యేక మాక్ వెబ్ కౌన్సెలింగ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు బ్రిలియంట్ సంస్థల అధినేత డాక్టర్ న్యామతుల్లా భాష అదివారం బ్రిలియంట్ సంస్థలో జరిగిన విలేకరుల సమావేశం లో తెలిపారు. భారీ ఎత్తున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, రిటైర్డ్ డిజిపి కెఆర్ఎం కిషోర్ కుమార్, ప్రముఖ యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజ్‌లు, డిగ్రీ కాలేజ్‌లు హోటల్ మేనేజ్మెంట్ కాలేజీలు, మొదలగు నుండి వైస్ ఛాన్సులర్స్, ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్స్, ఛైర్మన్ లు పాల్గొని స్టూడెంట్స్ కెరీర్ గైడెన్స్‌కు అవసరమైన అమూల్యమైన విషయాలపై అవగాహన కల్గిస్తారని తెలిపారు. దేశంలోనే పేరొన్న ఇంజినీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలు తమ విద్యా సంస్థల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారని, వాటి ద్వారా స్టూడెంట్స్‌కి కావాల్సిన సమాచారాన్ని అందిస్తారని తెలిపారు. సదస్సుకు హాజరయ్యే స్టూడెంట్స్ కి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జరుగుతున్న సదస్సులో మరొక ప్రత్యేకత ఏమిటంటే స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా వారు సబ్సిడీ కూడిన ఎడ్యుకేషన్ లోన్స్ మంజూరు చేయుటకు అవకాశం కల్పిస్తున్నారు. సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు బాంక్ అధికారులు తెలియచేస్తారని న్యాయమత్ తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని, వేలాది మంది స్టూడెంట్స్ ఈ సదవకాశం వినియోగించుకొని ఉన్నత చదువులు చదువుతూ రాణిస్తున్నారని ఈ పేయిర్ లో పాల్గొన్న విద్యార్దులకు లక్కీ డ్రా ద్వారా ఇద్దరకు ల్యాప్ ట్యాప్ ఇవ్వబడుతుందన్నారు. ల్యాప్‌టాప్ లక్కీ డిప్ కూపన్‌ల కోసం, ఉచిత బస్ పాస్ కోసం, ఎంట్రీ పాస్‌ల



## డక్కిలిలో రోజుకో మోటార్ స్వాహా

### మాకు న్యాయం చేయాలంటూ రైతులు ఆవేదన



(షణ్ముఖ వెలుగు, డక్కిలి, జూన్ 30)

తిరుపతి జిల్లా డక్కిలి మండలం నరసనాయుడు పల్లి గ్రామం ప్రక్కన ఉన్న తెలుగు గంగ కాలవ నీటి సహాయంతో రైతుల పంట పొలాలకు వాడే మోటార్లను రోజుకో మోటర్ చొప్పున అర్ధరాత్రి సమయంలో దొంగలిస్తున్నారని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా డక్కిలి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత పది రోజుల నుండి అర్ధరాత్రి సమయంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి మోటార్లను,వాటికున్న వైర్లను బ్లేడ్ల సహాయంతో కోసి తీసుకెళ్లి పోతున్నారని డక్కిలి పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయిన కూడా తరచుగా మోటార్ల దొంగతనానికి అలవాటు పడిన వ్యక్తులు వారి చేతివాటం చూపిస్తున్నారన్నారు. ఆదివారం తెల్లవారుజామున రెండు మోటార్ల దొంగతనానికి పాల్పడ్డారని తెలియజేసేరు. ఇలా వారంలో ఇది మూడోసారి మోటార్లను దొంగిలించకు వెళ్లారని, ఇకనైనా డక్కిలి పోలీస్ సిబ్బంది రైతుల ఆవేదన పై దృష్టి పెట్టి మోటార్ల దొంగల పై చట్టపరమైన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## పదవికి వన్నె తెచ్చిన వేణుగోపాల్

### నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 30)

నెల్లూరు నగరంలోని మూలాపేటలో వెలసియున్న శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్యనిర్వాహణాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆరంభాకం వేణుగోపాల్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ పూలమాలవేసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానమునకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి తన పదవికి వన్నె తెచ్చి భక్తుల మన్ననలను పొందిన ఆరంభాకం వేణుగోపాల్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం ఆ దేవుని ఆశీస్సులు వారికి,
వారి కుటుంబ సభ్యులకు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, దేవాలయం చైర్మన్ లొకిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, దేవాదాయశాఖ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి ఆపరేషన్ల వైద్య శిబిరంకు విశేష స్పందన

## ఆదోని పట్టణ వామ్, ఆవోపా అధ్యక్షుడు శ్రీనాథ్ గుప్తా





(షణ్ముఖ వెలుగు, ఆదోని, జూన్ 30)
ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్), ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) వారి సంయుక్త ఆధ్వర్యంలో శాంతిరామ్ హాస్పిటల్, నంద్యాల, ఆరోగ్య శ్రీ వారి, సహకారంతో, ప్రముఖ ఎన్నారై కాకబాళ్ నగేష్ వారి సౌజన్యంతో శ్రీ హరళయ్య స్వామి గుడిలో ఈ నెల 30వ తేదీన జరిగిన ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరంకు విశేష స్పందన లభించిందన్నారు. సుమారు 318 మంది పేషెంట్లు హాజరై కంటికి సంబంధించిన వ్యాధులకు, లక్షణాలకు పరిష్కార మార్గం కనుగొని కృతార్థులైనారని ఆదోని పట్టణ వామ్, అవోపా ప్రెసిడెంట్ వంకదారి శ్రీనాథ్ గుప్తా ఇందుమూలంగా తెలిపారు. అవసరమైన ప్రతి ఒక్కరికి విలువైన కంటి శుక్లానికి సంబంధించిన లెన్స్ ఉచితంగా అమర్చి అక్కడ ఆస్పత్రిలో పేషెంట్లు ఉండడానికి కావాల్సిన ఆహార, వసతి సౌకర్యాలను ఉచితంగా కల్పించి ఆదోని నంద్యాల రానుపోను రవాణా సౌకర్యం ఉచితంగా కల్పించి పేషెంట్లకు ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ఆపరేషన్లు చేస్తున్నామని, దీని ద్వారా ఖరీదైన వైద్యానికి నోచుకోని ఎంతో మందికి దారి చూపి కంటి చూపు కలిగించడంలో సఫలీకృతులు అయినందుకు తమకెంతో ఆనందంగా ఉందని శిబిర సౌజన్యకర్త దానశీలుడు శ్రీ కాకుబళ్ నగేష్ అన్నారు. తొలుత ముఖ్య అతిథులైన రాచోటి సుధాకర్, శిబిరదాత కాకుబళ్ నగేష్, వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, మమతా శ్రీ, చెన్న బసప్ప, మిరియాల శ్రీధర్, విశ్వనాథ్, రఘు, శ్రీదేవి, జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపు ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆదోని పట్టణ వామ్, అవోపా అధ్యక్ష కార్యదర్శులు శ్రీ వంకదారు శ్రీనాథ్ గుప్తా, నాయకంటి రఘు కోశాధికారులు డాక్టర్ రంజిత్ కుమార్, యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు ప్రతాప్ ఈరన్నశెట్టి, వెంకటేష్ బాబు, లక్ష్మీనారాయణ, విశ్వనాథ్, సురేష్, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతా శ్రీ, నాయకంటి శ్రీదేవి కోశాధికారి దండల అనూష, తదితరులు హాజరయ్యారు.





## ప్రగతి ఛారిటీస్ సంస్థకు వీపీఆర్ విరాళం

### రూ.3 లక్షల చెక్కు అందజేసిన వేమిరెడ్డి దంపతులు

### గులాబీ పూలతో కృతజ్ఞతలు తెలిపిన చిన్నారులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 30)
నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, తమ ఔదార్యం చాటుకున్నారు. నెల్లూరులోని ప్రగతి ఛారిటీస్ సంస్థకు రూ.3 లక్షల విరాళం అందించి ఆదుకున్నారు. ఆదివారం ఛారిటీస్ ఇన్‌ఛార్జి సుబాష్ .. పలువురు చిన్నారులతో కలిసి నెల్లూరులోని విపిఆర్ నివాసంలో ఈ చెక్కును అందుకున్నారు. అనంతరం సుబాష్ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఏటా ప్రగతి ఛారిటీస్ నిర్వహణకు 3 లక్షల రూపాయలు అందిస్తున్నారని చెప్పారు. 2012 నుంచి ఏటా ఈ విరాళం అందిస్తూ ఆదుకుంటున్నారని వివరించారు. ప్రగతి ఛారిటీస్ ద్వారా మూగ, చెముడు చిన్నారులకు చదువు అందిస్తున్నామన్నారు. అలాగే మెంటల్లీ డిజేబుల్స్ చిన్నారుల బాగోగులు చూసుకుంటున్నట్లు వివరించారు. అలాంటి చిన్నారులున్న ప్రగతి ఛారిటీస్ కు విపిఆర్ దంపతుల ఔదార్యం మరువలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు వేమిరెడ్డి దంపతులకు గులాబీ పూలు అందించి కృతజ్ఞతలు తెలిపారు.

# జులై 4న దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 30)
జులై 4న దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రాజశేఖర్, ఎస్‌ఎఫ్ఐ నగర కార్యదర్శి బండి వీరస్వామి, పీడీఎస్‌యూ జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్ పాల్గొని బంద్ వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్, యూజీసీనెట్ పరీక్ష పేపర్ లీక్‌ను నిరసిస్తూ 2024 జులై 4వ తేదీన దేశవ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ చేస్తున్నట్లు ఎస్‌ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్‌ఎఫ్, ఎన్‌ఎస్‌యూఐ, పీడీఎస్‌వో కేంద్ర కమిటీలు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. వన్ నేషన్–వన్ ఎక్సమ్ ముసుగులో మొత్తం పరీక్ష వ్యవస్థ కుప్ప కూలిందని ఆరోపించారు. రాజ్యాంగంలో ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి తీసుకొని రాష్ట్రాల హక్కులను బలహీనపరిచి ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీసిందన్నారు. విద్యార్థుల విద్యా భవిష్యత్తు ప్రమాదంలో ఉందన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ)జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైంది. తీవ్రమైన అవకతకు, వ్యత్యాశాలతో జరిగిన నెట్ పీజీ పరీక్షకు తీవ్ర విమర్శలు రావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో బాధ్యత వహించి వాయిదా వేసిందన్నారు. జూన్ 4న ప్రకటించిన నీట్ పరీక్షా ఫలితాలు పారదర్శకంగా లేవని పేపర్ లీక్ పై ఫిర్యాదులు వెల్లువెత్తారు దీంతో లక్షల మంది విద్యార్థులు నష్టపోయారన్నారు. ఇటువంటి కేంద్రీకృత పరీక్షలు విద్యను ప్రైవేటీకరించడాన్ని, కోచింగ్ సెంటర్ల సంస్కృతిని పెంపొందించి, ప్రోత్సహిస్తున్నది ఇది అత్యంత ప్రమాదకరమన్నారు. ఉన్నత విద్య మాత్రమే కాకుండా పాఠశాల విద్యా పరిస్థితి కూడా దారుణంగా ఉంది. బిజెపి పాలనలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో కోత, ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గడం జరిగిందన్నారు. 2018–19, 2021–22 మధ్య దేశంలో మొత్తం పాఠశాల సంఖ్య 1551000నుండి 1489115 కు తగ్గాయి 61885 పాఠశాలలు మూసివేశారని పేర్కొన్నారు.

విద్యార్థి లోకం బంద్‌లో పాల్గొని, తరగతులను బహిష్కరించి, ర్యాలీలు, నిరసనలు తెలియ చేయాలని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎన్టిఏ వ్యవస్థను రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, ఇప్పటికే ఉన్న అడ్మిషన్ విధానాలను కేంద్రీకృత ప్రవేశ పరీక్షలతో భర్తీ చేసే ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలన్నారు. ముంబై ఐఐటి నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు, నిర్భందాలు యూనివర్సిటీలో ప్రజాస్వామ్యాన్ని అణిచివేత చర్యలు ఆపాలని, దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేతను ఆపాలని, విభజన చట్టంలో ఏపీ కి కేంద్రం ఇస్తామన్న 11 జాతీయ విద్యాసంస్థలకు నిధులు కేటాయించి, అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

## కలెక్టర్‌ను కలిసిన బహుజన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వంగేపురం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 30)
ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తమీమ్ అన్సారియాను బహుజన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వంగేపురం కార్తీక్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల సమస్యల గురించి వివరించారు. ముఖ్యంగా హాస్టల్లో ఉన్నటువంటి సమస్యలను గూర్చి వివరంగా తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ప్రవాస భారతీయుడి సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 30)
ఒంగోలు మండలం ఉలిచి గ్రామానికి చెందిన అన్నపురెడ్డి హనుమంతురావు (45) గుండెపోటుతో మరణించారు. ఇతను రోజువారీ పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తుంటారు. ఆకస్మికంగా కుటుంబానికి ఆసరాగా ఉన్న వ్యక్తి మృతి చెందటంతో దిక్కు తోచని స్థితిలో కుటుంబం ఉంది. అంత్యక్రియలకు ఆ కుటుంబం ఇబ్బంది పడుతున్న విషయం సూర్య శ్రీ ట్రస్ట్ సలహాదారుడు మండవ సుబ్బారావు దృష్టికి రావడంతో ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్ భాష దృష్టికి తీసుకు వెళ్లి ప్రవాస భారతీయుడు బాబు బాల సహకారంతో పదకొండు వేల రూపాయల సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సూర్య శ్రీ ట్రస్ట్ సలహాదారుడు మండవ సుబ్బారావు, కార్యదర్శి షేక్ సర్దార్ భాషా, చుంచు సింగయ్య, యెర్రంనేని వెంకట శేషయ్య, చుంచు లక్ష్మీనాయణ, మన్నె హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## 1న ఇంటి వద్దకే పెన్షన్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 30)



వృద్ధాప్య, వితంతు పెన్షన్లను ఏప్రిల్ నెల నుంచే రూ.4 వేలకు పెంచి గడిచిన 3నేలలకు సంబంధించిన రూ.3వేలతో ఈ నెల రూ.4 వేలు కలిపి రూ. 7వేల పెన్షన్ను జూలై 1న అందజేస్తున్నట్లు క్లస్టర్ ఇంచార్జ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి శుక్రవారం తెలిపారు. కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సారథ్యంలో జూన్ ఒకటో తేదీ ఉదయం 6 గంటలకు సచివాలయ సిబ్బందితో పాటు హాజీపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అర్హులైన పింఛన్‌దారులకు నగదు ఇప్పించాలని కోరారు.

## దువ్వూరు శేషరెడ్డిని పరామర్శించిన నేదురమల్లి రామ్ కుమార్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, జూన్ 30)
చిట్టమూరు మండలంలో మల్లాం గ్రామపంచాయతీలోని వైఎస్ఆర్సిపి నాయకులు దువ్వూరు శేష రెడ్డి తల్లి ఈశ్వరమ్మ ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు నేదురమల్లి రామ్ కుమార్‌రెడ్డి వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నేడు ఎల్లమ్మ కొలుపులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, జూన్ 30)
నేడు జరిగే ఎల్లమ్మ కొలుపులు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ పిలుపునిచ్చారు. నేడు కోటపాటి జనార్ధన్ రావు ఇంటి వేలవేల్పు అయినా ఎల్లమ్మ కొలుపులను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోటపాటి జనార్ధన్ కోరారు.

## రాష్ట్రమంతటా నేడు పండగ వాతావరణంలో పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 30)
చెప్పిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పెంపు, 3 వేల నుండి 4 వేల రూపాయలు ఒక్క జులై నెల మాత్రమే 7 వేల రూపాయలు అందిస్తున్న సందర్భంగా వేలాది మంది కార్యకర్తల సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ నాయకులు 7వేల రూపాయల పెన్షన్ ఎలా ఇస్తారు, సాధ్యం కాదు అన్నారుగా? వైసీపీ నాయకుల్లారా కళ్ళు ఉంటే రేపు ఉదయం చూడండి ఎలా ఇస్తున్నామో అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ పార్టీ, గత ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అన్నిరకాలుగా దివాళా తీసింది. రాష్ట్రాన్ని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆర్థికంగా తీవ్ర సంక్షోభంలో వెనక్కి నెట్టినా ఎన్నికల వేళ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కట్టిగా నెరవేరుస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని దివాళాతీయిస్తే ఒక సమర్ధుడు, రాజనీతిజ్ఞుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశంపార్టీ క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## నేడు ప్రతి టిడిపి నాయకులు పాల్గొనాలి

### మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు




(షణ్ముఖ వెలుగు, పామూరు, జూన్ 30)
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట నెరవేర్చిన సందర్భంగా పామూరు మండలంలో సామాజిక పింఛన్లు రూ.3,000 నుండి రూ.4,000 పెంపు జూలై 1 నామ్ మూడు నెలలు పెరిగిన వెయ్యి రూపాయలతో కలిపి ఒకేసారి ఇంటిదగ్గరకే రూ.7,000 అందజేత కొత్త పాసు పుస్తకాలతో పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క టీడీపీ నాయకులు విజయవంతం చేయవలసిందిగా పామూరు మండలం అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కోరారు.

# ప్రధానోపాధ్యాయులు చీమలమర్రి కి పదవి విరమణ సన్మానం






(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 30)
పొదిలి పట్టణంలోని సెయింట్ ఆన్స్ స్కూల్ ఆవరణలో కొనకనమిట్ల మండలంలోని వాగేమడుగు ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయు లుగా పనిచేస్తున్న చీమలమర్రి బాలసుబ్రమణ్యంకు ఉద్యోగ పదవి విరమణ చేస్తున్న సందర్భముగా యూటీఎఫ్ కొనకనమెట్ల మండలశాఖ, వాగమడుగు పాఠశాల ఉపాధ్యాయులు, వారి బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు షేక్ కే డాంగే షరీఫ్, బరిగే నరసింహారావు, హాజరయ్యారు. డాంగే షరీఫ్ మాట్లాడుతూ వాగమడుగు ప్రాథమిక పాఠశాల మండలంలోని అత్యధికంగా పిల్లలు, ఉపాధ్యాయులు ఉన్న పెద్ద పాఠశాల అని అలాంటి పాఠశాలలో బాల సుబ్రహ్మణ్యం హెడ్మాస్టర్ గా పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని, సమయపాలన క్రమశిక్షణ కు మారుపేరని ఆయన సేవలను కొనియారు. విద్యాశాఖాధికారి బరిగే నరసింహారావు మాట్లాడుతూ పాఠశాలకు ఇన్‌స్పెక్షన్ వెళ్ళినప్పుడు పాఠశాల రికార్డులు, విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల యొక్క కమిట్మెంట్ చాలా చక్కగా పాఠశాలను నిర్వహించారని ఆయనను ప్రశంసించారు. ఆపస్ రాష్ట్ర నాయకులు సిహెచ్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉత్తమమైన, పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని అలాంటి వృత్తిలో బాలసుబ్రమణ్యం అనేక వందల మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారు చేశారన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కే నాసర్ మహమ్మద్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి శ్రీనివాసులురెడ్డి, దిలీప్ చక్రవర్తి, వాయిగే మడుగు పాఠశాల ఉపాధ్యాయులు తాళ్లూరి చినబాబురావు, బివివి నాగలక్ష్మి, రమాదేవి చంద్రశేఖర్, పులి శ్రీనివాస్, పాఠశాల యాజ మాన్యం నారాయణ, బిటిఎ నాయకులు శివకాశయ్య, ఎస్వీ నరసింహా రావు, ఎన్ డి వి ప్రసాద్, పావని మురళి, గోవింద ప్రసాద్ ,సంధాని భాష, సిహెచ్ గోవింద ప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం కుమారుడు సాయి శరత్ కుమార్తె సాయి సుప్రజ అల్లుడు రామకృష్ణ, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జెఎసి స్టూడెంట్స్ నూతన కమిటీ నియామకం



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, జూన్ 30)
ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రియాదవ్ ఆదేశాల మేరకు గూడూరులో ఏపీ స్టూడెంట్స్ జెఎసి గూడూరు నియోజకవర్గ అధ్యక్షులుగా బిరదవోలు లవన్ కుమార్, నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా సూర్యని నియమిస్తూ తిరుపతి జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షులు ఉపేంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీ స్టూడెంట్స్ జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఏపీ స్టూడెంట్స్ జేఏసీని బలోపేతం చేస్తూ నియోజకవర్గ కమిటీలు మరియు జిల్లాస్థాయి కమిటీలు, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో కూడా పూర్తిస్థాయిగా ఏపీ స్టూడెంట్స్ జెఎసి ని, బలోపేతం చేస్తున్నామని చెప్పి తెలియజేశారు. అదేవిధంగా గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న అధికార పార్టీకి పార్లమెంట్లో అధిక బలం ఉండడం చేత రాష్ట్రానికి రావాల్సినటువంటి విభజన హామీ చట్టాలను సాధించుకోలేకపోయామని, పార్లమెంటులో ఉన్నటువంటి అధికార పార్టీకి సంఖ్యా బలం సరిగా లేనందున ఇతర పార్టీలపై ఆధారపడటం చేత నేడు రాష్ట్రవ్యాప్తంగా మా ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జెఎసి కమిటీలను పూర్తి చేసి బలోపేతంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా గతంలో సమైక్యాంధ్ర ఉద్యమాన్ని ఏ విధంగా చేశామో రాష్ట్ర ప్రజలందరికీ కూడా తెలుసని అంతకన్నా రెట్టింపుతో ఈ రాష్ట్రానికి రావాల్సినటువంటి ప్రత్యేక హెూదా మరియు విభజన హామీలను చట్టాలు అన్నిటిని సాధించుకొనుటకు కేంద్రంతో పోరాడుతామని చెప్పి తెలియజేశారు. అన్ని జిల్లాల్లో కమిటీలు పూర్తిచేసి మా యొక్క అజెండాలను రాష్ట్రస్థాయిలో ప్రకటన చేస్తామని చెప్పి ఆయన కార్యకర్తలతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి మరొక అతిథిగా ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షులు ఉపేంద్ర కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ ఏపీ స్టూడెంట్స్ జెఎసి కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, జెఎసి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మీయ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ముత్తుముల

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 30)
గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో నక్కా వెంకట కృష్ణ యొక్క ఆత్మీయ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి కొమరోలు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నంద్యాల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని పదవీ విరమణ పొందుతున్న నక్కా వెంకట కృష్ణ గురించి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి, సమాజానికి వీరు చేసిన సేవలను ప్రశంసించారు. అనంతరం సన్మాన గ్రహీత నక్కా వెంకటకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, పూర్వ విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని వీరి ఉద్యోగ బాధ్యతను ప్రశంసించి ఘనంగా సన్మానం చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, గిద్దలూరు మండల జడ్పీటిసి బుడత మధుసూదన్ రావు, కౌన్సిలర్ భూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, వేణు గోపాల్ స్వామి దేవస్థాన అధ్యక్షులు ఓ. వెంకటయ్య, యావా స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మొర్రి పిచ్చయ్య, కాటంరాజు దేవస్థాన అధ్యక్షులు పల్లెబోయిన వెంకట్రారాజు, జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు గురు ప్రసాద్, యాదవ ఎంప్లాయిస్ అధ్యక్షులు రవికాంత్, తదితరులు పాల్గొని నక్కా వెంకట కృష్ణ గురించి ఉపన్యాసించి ఘనంగా సన్మానించారు.





## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, జూన్ 30)
దొరవారిసత్రం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాన్ని సుళ్ళురుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు వసతులు సరిగా కల్పించడం లేదని కొందరు ద్వారా సమా చారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ శ్రీ తనిఖీలో భోజనశాల, మరుగుదొడ్లు, వంటగది, స్నానపు గదుల ప్రదేశం, పరిసరాలు అధ్వాన్నంగా ఉండడంతో ఆమె కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ పై మండిపడ్డారు.చేశారు. ఈ సమస్యలను సరిదిద్దుకోవాలని, లేని పక్షంలో తగిన చర్యలు చేపడుతానని హెచ్చరించారు. పిల్లల విద్య, ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కూడా చెప్పారు. పిల్లల తల్లిదండ్రుల ద్వారా, వేరే వారి ద్వారా సమస్యలు ఉన్నట్లు నా దృష్టికి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్ దేనని మందలించారు. ఎమ్మెల్యే వెంట తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండలంలో పింఛన్ల పంపిణీ

## ప్రారంభించనున్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల, జూన్ 30)




మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి స్వగ్రామమైన వెల్దుర్తిలో సోమవారం ఉదయం 6 గంటలకు పెంచిన పింఛన్లను ఎన్టీఆర్ భరోసా పేరుతో లబ్ధిదారులకు అందించనున్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా పెరిగిన పింఛన్ 4000 రూపాయలతో పాటు ఏప్రిల్ మే జూన్ నెలలకు సంబంధించి అదనంగా మరో 3 వేలుతో కలిపి మొత్తంగా 7వేల రూపాయలు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి నేరుగా అందించనున్నారు. అనంతరం మాచర్ల పట్టణంలోని పలు వార్డులలో లబ్ధిదారులకు పెంచిన సామాజిక పింఛను అందజేయనున్నారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో, పట్టణాలలో ఆయా సచివాలయ ఉద్యోగులతో కలిసి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ యూనిట్ బూట్ ఇన్చార్జిలు మండల పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెరిగిన పింఛన్‌ను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు.

# 10న అఖిలభారత కోర్కెల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 30)




బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక,కర్షక, ప్రజా వ్యతిరేక దానాలను నిరసిస్తూ జులై 10 జరిగే ఆలిండియా కోర్కెల దినోత్సవంను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఆదివారం పొదిలిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కె. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పదేళ్లలో అనుసరించిన కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను దేశవ్యాప్తంగా ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు.ఫలితంగా అధికారం కోసం భాగస్వామ్య పక్షాల మీద ఆధార పడాల్సిన దుస్థితి బిజెపికి దాపురించిందన్నారు. అయినా కుక్క తోక వంకరన్నట్లుగా బిజెపి తన వైఖరి మార్చుకోకుండా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తుంద న్నారు.ప్రావిడెంట్ ఫండ్ చెల్లించని యజమానులు విధించే పెనాల్టీని 25 శాతం నుంచి 5% తగ్గించి తన ప్రభుభక్తిని చాటుకుందనిఅన్నారు. ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్నం భోజనం పథకం,వి.ఓ.ఎ.లకు కనీస వేతనాలు అమలు చేయకపోగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా కల్పించలేద న్నారు.మరొకవైపు ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు.కార్మిక లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని, ప్రావిడెంట్ ఫండ్ యదావిధిగా కార్మికులకు చెల్లించాలని, స్కీం వర్కర్స్ కి కనీస వేతనాలు అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం పథకం, స్కూల్ స్వీపర్స్,వి.ఓ.ఎ.,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఆశా,అంగన్వాడి, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుతీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు.గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉద్యోగులు,వర్కర్లను మా ప్రభుత్వం వచ్చిందని మీరు మానుకోండి మా పార్టీ వాళ్ళను పెట్టుకొంటామంటూ భయాందోళనలకు గురిచేస్తున్నారు. ఇప్పటికే జిల్లా మధ్యాహ్న భోజన పథకం,ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడం ప్రారంభమైంది. రాజకీయకారణాలతో వర్కర్లను తొలగించడం మానుకోవాలన్నారు.టిడిపి ఎన్నికల మ్యాని ఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.గత ప్రభుత్వంలో పోరాడిన అంగన్‌వాడీ, మున్సిపల్,సమగ్ర శిక్ష ఉద్యోగులతో చేసుకున్న ఒప్పందాన్నింటిని అమలు చేయాలని, స్వచ్ఛభారత్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,సమగ్ర శిక్ష ఉద్యోగులు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కమిటి తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి కొండారెడ్డి, జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు, నాయకులు డికెయం రఫీ, బంకా సుబ్బారావు, తాండవ రంగారావు, పి కల్పన, పి ఆంజనేయులు, యస్‌కె అన్వర్, కె నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్స్‌ని ఇలా తింటేనే బరువు తగ్గుతారు



ప్రజెంట్ అందుబాటులో ఉన్న ఫుడ్స్‌లో ఓట్స్ ఒకటి. వీటిని ఎవరైనా తినొచ్చు. ఊబకాయం నేటి కాలంలో ముఖ్య సమస్య. బరువు తగ్గడానికి ఓట్స్ కూడా హెల్ప్ చేస్తాయి. ఇందుకు కారణం.. ఇందులో కొలెస్ట్రాల్‌ని తగ్గించే గుణాలున్నాయి. కాబట్టి, బరువు తగ్గడానికి ఓట్స్ తీసుకోవడం మంచిది.

**బరువు తగ్గేందుకు..**

ఓట్సులో ఒమేగా 6 ఆయిల్, లినోలెయిక్ యాసిడ్స్ ఉన్నాయి. వీటిని సాధారణంగా మంచి కొవ్వులు అంటారు. ఇందులో మాంగనీస్, ఫాస్పరస్, మెగ్నీషియం, కాపర్, ఐరన్, జింక్, ఫోలేట్, విటమిన్ బి1, బి5, కాల్షియం, పొటాషియం, విటమిన్ బి 6, విటమిన్ బి3 వంటి ఎన్నో మూలకాలు ఉన్నాయి. ఓట్స్‌లో ఫైబర్, ప్రోటీన్స్ పుష్కలంగా ఉన్నాయి. దీని వల్ల బరువు ఈజీగా తగ్గుతారు.

**ఏ ఓట్స్..**మనం తీసుకునే ఓట్స్ కూడా ఏవి తీసుకుంటున్నామో చూసుకోవాలి. ముఖ్యంగా ప్రాసెస్డ్ ఓట్స్ మంచివి కాదు. బరువు తగ్గేందుకు స్టీల్ కట్ ఓట్స్, రోల్డ్ ఓట్స్ మంచివి. వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అదే విధంగా, సాధారణ ఓట్స్ కంటే ఇన్‌స్టంట్ ఓట్స్‌లో 70 శాతం ఎక్కువ కేలరీలు ఉంటాయి.







**ఎలా ప్రిపేర్ చేయాలి..**ఓట్స్ తయారు చేసే విధానం కూడా ముఖ్యమైనది. ఓట్స్‌ని పాలు కలపకుండా తీసుకోవడం మంచిది. మరీ తీసుకోవాలనుకుంటే లో ఫ్యాట్ మిల్క్‌తో కలిపి తీసుకుంటే బరువు తగ్గుతారు.

**తీపికోసం..**ఓట్స్ ఎలాంటి రుచి ఉండవు. దీని కారణంగా మార్కెట్‌లో రుచికరంగా చేయడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఇవన్నీ నిజమైన మంచి గుణాలను నాశనం చేస్తాయి. ఓట్స్‌లో పంచదార కూడా వేయొద్దు. తీపి కావాలనుకుంటే ఓట్స్ పండ్లు, నట్స్ వేయడం వల్ల రుచితో పాటు హెల్దీగా మారతాయి.

# ఉదయాన్నే రాగిపిండితో ఈ బ్రేక్‌ఫాస్ట్ చేసి తింటే చాలా మంచిది..




రాగుల్లో ఎన్నో అద్భుత పోషకాలు ఉన్నాయి. వీటిని తినడం వల్ల ఎముకలు, జుట్టు, చర్మం, ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. అయితే, వీటిని ఎలా తినాలో తెలియదు చాలా మందికి. వీటిని మనం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే చాలా మంచివి. దీంతో రోజుకి కావాల్సిన శక్తి లభిస్తుంది. చాలా సమస్యలు దూరమవుతాయి. మరి అది ఎలా చేసుకుని తింటే మంచిదో తెలుసుకోండి.



**బ్రేక్‌ఫాస్ట్..**బ్రేక్‌ఫాస్ట్ చాలా ముఖ్యమైన మీల్. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ చేసుకుని తింటే రోజంతా ఎనర్జిటిక్‌గా ఉంటారు. అందుకే, బ్రేక్‌ఫాస్ట్ మానొద్దు. దీనిని తినడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి షుగర్, హైబీపి, గుండె జబ్బులని కూడా కంట్రోల్ చేయొచ్చు. బ్రేక్‌ఫాస్ట్ మానేస్తే టైప్ 2 డయాబెటిస్ రిస్క్ పెరుగుతుంది.

**రాగి జావ..??**

**రాగులు..**ఇతర ధాన్యాలతో పోలిస్తే రాగుల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో అమైనో యాసిడ్స్ ఉంటాయి. ఐసోలూసిన్, మెథియోనిన్, ఫెనిలాలనైన్, కాల్షియం, పొటాషియంలతో పాటు ఐరన్ కూడా పుష్కలంగా ఉంటుంది. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నవారికి రాగులు చాలా మంచివి. రాగుల్లో విటమిన్ బి6, ఫోలిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో డైటరీ ఫైబర్, ఫైబర్, పాలీఫెనాల్స్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ డయాబెటిక్, యాంటీ మైక్రోబయల్ గుణాలు కూడా ఉన్నాయి. రాగులతో మంచి బ్రేక్‌ఫాస్ట్ పాలప్పం చేసుకుని తినడం మంచిది. అదెలానో తెలుసుకోండి.



**పాలప్పంకి కావాల్సిన పదార్థాలు..**

**అరకప్పు రాగిపిండి, అరకప్పు గోధుమపిండి, 6 టేబుల్ స్పూన్ల కొబ్బరి తురుము, 5 టేబుల్ స్పూన్ల బొంబాయి రవ్వ**

**5 టేబుల్ స్పూన్ల బియ్యం, 1 టీ స్పూన్ ఉప్పు, అరకప్పు నీరు, 1 టీ స్పూన్ ఈస్ట్, 2 టేబుల్ స్పూన్ల పంచదార**

**తయారీ విధానం..**

ముందుగా ఓ గిన్నె తీసుకుని అందులో ఈస్ట్ తప్పా మిగతా పదార్థాలన్ని బాగా కలపండి. అందులోనే ఒకటిన్నర కప్పుల నీరు పోసి బాగా మెత్తగా కలుపుకోవాలి. 2 నిమిషాల పాటు మెత్తగా కలుపుకుని మరో గిన్నెలో ఈస్ట్ తీసుకుని అందులో నీరు, పంచదార కలపండి. గోరువెచ్చని నీటిలో ఈస్ట్ కలపండి. ఇప్పుడు ఇందులో కలపిని నీరు పోసి మరికాసేప కలపండి. దీనిని 20 నుంచి 30 నిమిషాల పాటు అలానే ఉంచండి. తర్వాత బాగా పులిసిన పిండిన పాలప్ప పాన్‌లో వేసి కాల్చి తినడమే.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com